సూర్య ఉదయం
ప్రతి పదం... ప్రజా శ్రేయస్సుకు
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 06 - 03 - 2026

# ఎమ్మిగనూరు పట్టణంలోని ఎంఎస్‌జెడ్‌పీహెచ్ బాలికల పాఠశాలను

## ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి

### పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంకు సంబంధించిన వివరాలుబియ్యం, సరుకుల నిల్వలు! రోజువారీ మెనూ అమలు!

### స్టోర్ రూమ్ నిర్వహణ!

### గుడ్లు, వేరుశెనగబెల్లం చిక్కీ సరఫరా!







**సూర్య ఉదయం ప్రతినిధి :–** ఎమ్మిగనూరు పట్టణం లోని ఎంఎస్‌జెడ్‌పీహెచ్ బాలికల పాఠశాలను ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఆకస్మికంగాతనిఖీ చేశారు మధ్యాహ్న భోజన పథకంకు సంబంధించిన పదార్థాల నాణ్యత వంటి అంశాలను ఎమ్మెల్యే సవివరంగా పరిశీలించారు.అలాగే విద్యార్థులతో నేరుగా మాట్లాడి, భోజన నాణ్యత, మెనూ ప్రకారం భోజనం అందుతోందా?, తాగునీటి సౌకర్యం, ఉపాధ్యాయుల బోధన వంటి విషయాలను తెలుసుకున్నారు. తనిఖీలో ఎటువంటి ప్రధాన లోపాలు లేవని, భోజనం నాణ్యంగా విద్యార్థులకు అందుతోందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కింద ప్రభుత్వం అందిస్తున్న ఉత్తమ నాణ్యత గల బియ్యం, సరుకులు విద్యార్థులకు సక్రమంగా చేరేలా నిరంతరం పర్యవేక్షించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు.ఈ పాఠశాల రాష్ట్రస్థాయిలో విద్యా ప్రమాణాలు, విద్యార్థుల సంఖ్య పరంగా రెండో స్థానంలో నిలిచిందని ప్రశంసించిన ఎమ్మెల్యే ఈ ఏడాది మొదటి స్థానాన్ని సాధించాలని విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు, స్థానిక నాయకులు, ఎంఈఓ, విద్యా కమిటీ చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూకట్పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నీ కలిసిన

## తెలంగాణ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్



TELANGANA PRADESH YOUTH CONGRESS
Office: 31, Gandhi Bhavan, Nampally, Hyderabad-500001 | Mobile: 8008573343

Jitta Ramyakrishna Sunil Yadav
State Secretary
Date: 05-03-2026

To,
The Deputy Commissioner,
Kukatpally Circle-52,
GHMC.

Subject: Request for Mosquito Fogging in Khaitlapur Division – Reg.

Respected Sir,

I would like to bring to your notice that after Balajinagar Division was separated from Moosapet Circle and Khaitlapur Division was newly formed, no mosquito fogging activities have been carried out in our areas. Due to this, there has been a heavy increase in mosquitoes, which is causing serious inconvenience and health concerns to the residents.

We kindly request you sir, the concerned department to arrange regular fogging and mosquito control measures in the below-mentioned areas at the earliest:

- Pragathi Nagar
- Sri Hari Nagar
- Habeeb Nagar
- Anjaneya Nagar
- Power Nagar
- Green Hills Road
- Sevalal Nagar
- Raghavendra Society
- Khaitlapur
- Sriram Nagar

This will help prevent the spread of diseases like dengue and malaria.

Thanking you.

Yours sincerely,
Jitta Ramya Krishna Sunil Yadav
Telangana State Youth Congress Secretary
In-charge, Suryapet District

Cyberabad Municipal Corporation
05 MAR 2026
Kukatpally Circle-52, CMC

**సూర్య ఉదయం ప్రతినిధి కూకట్ పల్లి :**బాలాజీ నగర్ డివిజన్ మూసాపేట్ సర్కిల్ నుండి విడిపోయి కైతలాపూర్ డివిజన్ కొత్తగా ఏర్పడిన తర్వాత దోమల ఫాగింగ్ ప్రగతి నగర్, శ్రీహరి నగర్, హబీబ్ నగర్, అంజయ్య నగర్, పవర్ నగర్ ప్రాంతాల్లో దోమల ఫాగింగ్ నిర్వహించబడలేదని డిప్యూటీ కమిషనర్ గంగాధర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. దీనివల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది అలాగే ప్రజల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంది, కాగా సంబంధిత శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ కి తెలియజేయడం జరిగింది. యొక్క కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులుఅనిల్, సంతు, బుజ్జి, యుగి, రాజు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి



**సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్ పల్లి:**కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ మేడ్చల్ మాజీ కార్పొరేటర్ సబిహా గౌస్‌ఉద్దీన్ రానున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో ఆత్మీయంగా మాట్లాడుతూ వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, వారి అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు మహిళలు సహకారం అవసరమని మాజీ కార్పొరేటర్ మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ కి చెందిన మహిళలు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# పేదల గుడిసెలను తొలగించాల్సి వస్తే ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలు చూపాలని

## మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా.మున్సిపల్ కమిషనర్ కు వినతి:సిపిఐ






**సూర్య ఉదయం ప్రతినిధి :–**ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల పక్కన నిరుపేదలు వేసుకున్న గుడిసెలు మున్సిపల్ అధికారులు తీయించాల్సివస్తే ప్రత్యామ్నాయంగా ప్రతి కుటుంబానికి 2 సెంట్లు ఇంటి స్థలం చూపించి తొలగించాలని కోరుతూ గురువారం రోజున సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో బాధితులతో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా, సిపిఐ సీనియర్ నాయకులు భాస్కర్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ ఆనుకుని సర్వేనెంబర్ 317 దాదాపు 60 సంవత్సరాల నుండి పేదలు పూరే గుడిసెలు వేసుకుని పేదలు జీవనం సాగిస్తూ పొట్ట నింపుకోవడం జరుగుతుందని, కానీ ఉన్న పణంగా హైకోర్టు ఆదేశాలతో ఆ స్థలమును ఖాళీ చేయాలని మున్సిపల్ అధికారులు ఉక్కుమ్ జారీ చేయడం, పైగా వీరందరికీ టిట్కో గృహాలు ఇస్తామని వెళ్లాలని చెప్పడం జరుగుతుందని,టిట్కో గృహాలను తీసుకోవడానికి బాధ్యత కుటుంబాలు ఒప్పుకోవడం లేదని వారు తెలిపారు.కానీ స్థలంలో నివసిస్తున్న కొంత మందికి పేదలకు గతంలో అధికారులు పొసిషన్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరిగిందని,ఆ స్థలాలలో వేసుకున్న పూరే గుడిసెలను ఖాళీ చేసి వెళ్లాలని మున్సిపల్ అధికారులు మెమోలు ఇవ్వడం బాధాకరమని వారు తెలిపారు.317 సర్వే నెంబర్ లో పేదలు వేసుకున్న గుడిసెలను ఖాళీ చేయించాలని చూస్తే 50 నిరుపేద కుటుంబాలు ఉన్న పణంగా రోడ్డు నా పడతాయని అందుకు ప్రత్యామ్నాయంగా ప్రతి కుటుంబానికి 2 సెంట్ల ఇంటి స్థలాలను చూపించి ఖాళీ చేయించాలని సిపిఐ గా మున్సిపల్ కమిషనర్ ను డిమాండ్ చేశారుమానవ దృక్పథంతో ఆలోచించి వారి జీవన భృతి దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ కమిషనర్ పై ఉందని వారు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు గంగిరెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీముల్లా, సిపిఐ నాయకులు మల్లికార్జున గౌడ్,నరసింహులు, నాగరాజు, నాగేంద్ర, నరసింహులు, రాఘవేంద్ర, మహ్మద్ హుస్సేన్, మరియు బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




**కౌతాళం మార్చి5(సూర్యఉదయం):–** కౌతాళం మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.గురువారం టిడిపి నేతలు చెన్న బసప్ప,డోమ్మలదిన్నె రమేశ్ గౌడ్ చేతుల మీదుగా బాపురం మాల హనుమేష్ కు రూ.37,465 విలువైన చెక్కును అందజేశారు.పేద ప్రజలు ఆసుపత్రి చికిత్స ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందుతుందని చెన్న బసప్ప తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు చంద్ర, సిద్ధు, సుబ్రహ్మణ్యం రాజు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కంటే రూ.25 వేలు

## సీఎం చంద్రబాబు

### పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై శాసనసభలో సీఎం చంద్రబాబు ప్రకటన



2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏడాదికి 6.70 లక్షల మంది పిల్లలు పుడుతున్నారని 1.5 శాతంగా సంతానోత్పత్తి రేటు ఉందని వెల్లడిజనాభా నిర్వహణపై దృష్టి సారించాల్సిన సమయం వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. లేకపోతే భవిష్యత్తులో చాలా సమస్యలు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై అసెంబ్లీలో సీఎం ప్రకటన చేశారు. 1.5 ఉన్న టీఎఫ్ఆర్‌ను 2.1కు తీసుకెళ్లటం మన లక్ష్యమని వెల్లడించారు. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కంటే కాన్పు సమయంలోనే రూ.25 వేలు ఇస్తామని ఈ నగదు పురస్కారం గేం ఛేంజర్ కానుందని భావిస్తున్నామని అన్నారు. జనాభా నిర్వహణపై ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో చర్చలు జరపాలని ఆ చర్చల తర్వాత పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ రూపొందిస్తామని సీఎం వెల్లడించారు.ఏప్రిల్ 1 నుంచి కొత్త పాలసీని అమలు చేస్తామని, పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ అమలు చేసిన మొదటి రాష్ట్రంగా ఏపీ నిలుస్తుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇద్దరి కంటే ఎక్కువ ఉంటే ఎన్నికల్లో పోటీకి అర్హత లేదనే చట్టం రద్దు చేశామని, ఇద్దరి కంటే తక్కువ మంది పిల్లలు ఉంటే పోటీకి అనర్హుల్ని చేయాల్సి వస్తుందేమోనని వ్యాఖ్యానించారు. పాపులేషన్ కంట్రోల్ నుంచి పాపులేషన్ కేర్ దిశగా వెళ్తున్నామని చెప్పారు. మాతృత్వ, శక్తి, నైపుణ్య, క్షేమ, సంజీవని అనే 5 అంశాలు తీసుకున్నామని అలానే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు 75 శాతం నుంచి 50 శాతానికి తగ్గించాలని చెప్పారు. 90 లక్షల మంది జంటల్లో 11 లక్షల మంది ఇన్‌ఫెర్టిలిటీ సమస్యతో ఉన్నారని, 11 లక్షల మంది సంతాన సాఫల్యానికి ప్రభుత్వం నుంచి సహకారం ఉంటుందని చెప్పారు.ఆరోగ్య సంరక్షణపై శిక్షణ: టీనేజ్ ప్రెగ్నెన్సీ 8.80 శాతం ఉందని దీన్ని 3 శాతానికి తగ్గించాలని సీఎం చంద్రబాబు చెప్పారు. పనిచేసే మహిళల కోసం వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్, పిల్లలకు బేబీ కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని, ఇంక భార్య మూడో కాన్పు ఉంటే భర్తకు 2 నెలలు సెలవు ఇస్తామని వెల్లడించారు. మహిళతో పాటు భర్త కూడా పిల్లల సంరక్షణ బాధ్యతలు చూడాలని చెప్పారు. 60 ఏళ్లు దాటిన వారు కూడా పని చేసుకునే అవకాశాలు కల్పిస్తామని అన్నారు. రిటైర్ కాబోయే 50 వేల మంది ఉద్యోగులను గుర్తించి ఆరోగ్య సంరక్షణపై శిక్షణ ఇస్తామని తద్వారా వారు రిటైరైన తర్వాత కూడా ఏదైనా పని చేసి సంపాదించే అవకాశం ఉంటుందని తెలిపారు. చైల్డ్ కేర్ విభాగాన్ని విస్తరిస్తున్నామని 10 వేల మంది సర్టిఫైడ్ కేర్ టేకర్స్‌ని సిద్ధం చేస్తామని సీఎం వెల్లడించారు.ఇప్పటి వరకూ కుటుంబ నియంత్రణకు ప్రాధాన్యం ఇచ్చామని ఇకనుంచి పాపులేషన్ మేనేజ్‌మెంట్ గురించి చర్చ చేస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇప్పుడు డ్రాఫ్ట్ పాలసీ రూపొందిస్తున్నామని, నెల రోజుల పాటు చర్చ తర్వాత తుదిరూపు ఇస్తామని వివరించారు. సంతానోత్పత్తి రేటు 2.1 ఉంటే సుస్థిర ప్రగతి ఉంటుందని అలానే దీనికంటే ఎక్కువగా ఉంటే జనాభా కొంత పెరుగుతుందని తెలిపారు. జపాన్‌లో 1.2, సౌత్ కొరియాలో 0.7 టీఎఫ్ఆర్ మాత్రమే ఉందని దీనివల్ల జనాభా తగ్గి మానవ వనరులు తగ్గిపోతాయని వెల్లడించారు. 1997లో ఏపీ పాపులేషన్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. మన వద్ద 1992లో టీఎఫ్ఆర్ 3 ఉండగా ఇప్పుడు 1.5కు వచ్చిందని తమిళనాడులో 1.4 శాతం, కేరళలో 1.6, బిహార్‌లో 3 శాతం ఉందని తెలిపారు."మనం జోక్యం చేసుకోకుంటే టీఎఫ్ఆర్ వేగంగా తగ్గుతుంది. ఏడాదికి 6.70లక్షల మంది పిల్లలు ఏపీలో పుడుతున్నారు. 57 శాతం మంది ఒక్కరితో ఆపివేస్తున్నారు. 32శాతం మంది ఇద్దరిని కంటున్నారు. 9 శాతం మాత్రమే ఇద్దరి కంటే ఎక్కువ మందిని కంటున్నారు. 60 ఏళ్లు దాటిన వారు 10 శాతం ఉన్నారు. 2047కు ఇది 23 శాతానికి చేరుతుంది. మనవద్ద పనిచేసే మహిళలు తక్కువగా ఉన్నారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏడాదికి 6.70 లక్షల మంది పిల్లలు పుడుతున్నారు. 2047 నాటికి రాష్ట్రంలో వృద్ధాప్యం ఎక్కువగా ఉంటుంది. రాష్ట్రంలో 1.5 శాతంగా సంతానోత్పత్తి రేటు ఉంది. దేశంలో కంటే రాష్ట్రంలో వృద్ధాప్యం ఎక్కువగా ఉంది."– చంద్రబాబు, సీఎం

# విజ్ఞాన వారోత్సవాలు నిర్వహించండి




**కౌతాళం మార్చి 5(సూర్యఉదయం):–**కౌతాళం మండలంలో ప్రభుత్వ యాజమాన్య ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల్లో విజ్ఞాన వారోత్సవాలు ఈ నెల 04 నుండి 06 తేదీ వరకు నిర్వహించవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారులు సూచించారు.ఈ సందర్భంగా ఎంఈఓ శోభరాణి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత మరియు పరిశోధనాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.నిర్వహణ తేదీలు పాఠశాల స్థాయి ఈ నెల 04,మరియు 5 మండల స్థాయి వేదిక ఆయా మండల కేంద్రాలలోని మండల విద్యాశాఖ అధికారి సూచించిన పాఠశాల జిల్లా స్థాయిఈ నెల 06తేదిన ఐఏఎస్ఈ కళాశాల,సిల్వర్ జూబ్లీ కళాశాల సమీపంలో, బి క్యాంప్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సందేహాల నివృత్తి కొరకు జిల్లా సైన్స్ అధికారిని 8790111331 వద్ద సంప్రదించవచ్చు అని అన్నారు.

# ఉపాధ్యాయుడిని కొట్టిన విద్యార్థులు

## అసలేం జరిగిందంటే!

### స్కూల్ ప్రాగణంలో ధూమపానం చేస్తున్న పిల్లలను మందలించిన టీచర్

### గత నెల 26న బోధనేతర సిబ్బందిపై విద్యార్థుల దాడి



గురువులను సాక్షాత్తూ దైవంతో పోలుస్తారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు అంటే ఎనలేని గౌరవం. వారితో మర్యాద పూర్వకంగా మాట్లడటం, వినయంగా మెలిగేవారు. కానీ అదంతా ఒకప్పుడు. ఇప్పుడు టీచర్‌కు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వకపోగా, ఉపాధ్యాయులపై దాడికి పాల్పడుతున్న ఘటనలు చూడాల్సిన దుస్థితికి వచ్చాం. మరి తప్పంతా పిల్లలదేనా అంటే కాదు, వారి వయసును దృష్టిలో పెట్టుకుని సున్నితంగా మందలించాల్సింది పోగా విద్యార్థుల తప్పులను భూతద్దంలో చూసి వారి పట్ల దారుణంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయులూ లేకపోలేదు. అయితే తరగతి గదిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండాగా మందలించాడన్న కారణంతో టీచర్ కొట్టారు పిల్లలు. ఎవ్వరు ఆపినా ఆగకుండా పొత్తి కడుపులో పిడిగుద్దులు కురిపించాడు. ఈ ఘటన మన కృష్ణా జిల్లాలోనే జరిగింది. దానికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలుసుకోవాలంటే ఈ కథనం చదవాల్సిందే.ఘటన జరిగింది గత నెలలో: కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గంలోని వీరవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో బోధనేతర సిబ్బందిపై విద్యార్థులు దాడి చేశారు. విద్యార్థులు స్కూల్ ప్రాగణంలో ధూమపానం చేస్తుండగా మందలించడంతో రెచ్చిపోయి సదరు సిబ్బందిపై దాడికి దిగారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత నెల 26న బోధనేతర సిబ్బందిపై జరిగిన దాడి ఘటన కొందరు విద్యార్థుల పెడ ధోరణికి నిదర్శనంగా నిలుస్తుంది. దాడి జరిగి వారమవుతున్నా ఎలాంటి చర్యలు లేకపోవడంతో అసంతృప్తికి లోనైన బాధితులు సంబంధించిన దృశ్యాలను సామాజిక మాధ్యమాల ద్వారా బయటపెట్టారు. దీంతో విద్యాశాఖ దీనిపై విచారణ చేపట్టింది.అమ్మను అంటారా: పాఠశాలలో 10వ తరగతి చదవుతున్న ముగ్గురు విద్యార్థులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో రహస్యంగా సిగరెట్లు తాగుతుండటాన్ని గమనించి వారిని మందలించారు. దీనిపై ప్రధానోపాధ్యాయురాలికి, సహచర ఉపాధ్యాయులకు ఫిర్యాదు చేసి, తరగతి గదిలో వారిని హెచ్చరించారు. ఈ క్రమంలో ఓ విద్యార్థి పలుమార్లు సదరు ల్యాబ్ టెక్నీషియన్‌ను పొట్టలో గట్టిగా మోదాడు. దీంతో ఆయన నొప్పి తాళలేక కన్నీటి పర్యంతమయ్యాడు. ఇదే క్రమంలో విద్యార్థులను మందలిస్తూ, దాడి దృశ్యాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరిస్తున్న బోధనేతర ఉద్యోగిని దుర్భాషలాడుతూ, ఆయనపై కూడా దాడికి పాల్పడ్డారు. అయితే వీడియోలో తన తల్లిని తిడుతున్నాడంటూ ఓ విద్యార్థి ఆరోపించడం గమనార్హం. వీరవల్లిలో ల్యాబ్ అసిస్టెంట్‌పై విద్యార్థి దాడి ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు విచారణ చేపట్టారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల దాడికి గల కారణాలను ఆరా తీశారు.'విరామ సమయంలో మరుగుదొడ్ల వద్ద సిగిరెట్లు తాగినట్లు వచ్చిన ఆరోపణలు, ల్యాబ్ అసిస్టెంట్ రవీంద్ర బూతులు మాట్లాడినట్లు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేపట్టాం. ఘటన జరిగిన 8 రోజుల తర్వాత వీడియోలను బయటకు వదలటం వెనుక ఎవరున్నా చర్యలు తప్పవు. దాడికి పాల్పడిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు బూతులు తిట్టి, వీడియోలు తీసిన సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయి. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నాం.' –రామారావు, డీఈఓవిద్యాశాఖ విచారణ: గత నెల (ఫిబ్రవరి) 26న ఈ ఘటన చోటు చేసుకోగా, బాధిత ఉపాధ్యాయులు అదే రోజు స్థానిక పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పాఠశాలకు వచ్చి ప్రాథమిక విచారణ జరిపిన పోలీసు సిబ్బంది, ముగ్గురు విద్యార్థులను స్టేషన్‌కు పిలిపించి, వారికి కౌన్సెలింగ్ నిర్వహించి పంపేశారు. దీనిపై ఎలాంటి కేసు వద్దని, విద్యార్థుల భవిష్యత్తు పాడైపోతుందంటూ ఉపాధ్యాయులు, కొందరు నాయకులు, పోలీసులకు చెప్పడంతో విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దాడికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో రావడంతో విద్యాశాఖ విచారణ చేపట్టింది. డీవైఈవో, ఎంఈవోల ఆధ్వర్యంలోని బృందం పాఠశాలను సందర్శించి ఘటన పూర్వాపరాలను తెలుసుకుంది. పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల నుంచి వివరాలు సేకరించింది. నివేదికను డీఈవోకు అందిస్తామని అధికారులు తెలిపారు.

# రెడీమిక్స్ లారీ డ్రైవర్ లకి రావలసిన వేతనం ఇప్పించిన రవి




**సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్ పల్లి:**పటాన్ చెరువు నియోజకవర్గంలోని బొల్లారం ఇండస్ట్రీ ఏరియా "విజయవాడ, అమరావతి, కాంక్రీట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రెడీమిక్స్ కంపెనీ"లో ఓనర్ రామచందర్ దగ్గర డ్రైవర్ లుగా ప్రశాంత్, తహిర్, అన్సారీ, డ్రైవర్ లు గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారు. ఏమి కారణం లేకుండా ముగ్గురినీ లారీ ఓనర్ రామ్ చందర్, డ్రైవర్ లనీ డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది. రెడీమిక్స్ డ్రైవర్ లకి ఒక్కొక్కరికి 16000/–వేల రూపాయలు రావాల్సి ఉండగా గత సంవత్సరం డిసెంబర్ నెల, వేత్తనం ముగ్గురికి కలిపి మొత్తం 48000/– వేల రూపాయలు రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ లని ఇబ్బంది పెడుతూ పంపించడంతో తోటి డ్రైవర్ల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ లకి జరిగిన అన్యాయం తెలియజేశారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన, "రెడీమిక్స్ ఓనర్ రామచంద్రరావు, దగ్గరికి వెళ్లి డ్రైవర్ లకు ముగ్గురికి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, డ్రైవర్ లకి మొత్తం డిసెంబర్ ఒక్క నెల వేతనం ఒక్కొక్కరికి 16000/– వేల రూపాయలు రావాల్సి ఉండగా ముగ్గురికి కలిపి మొత్తం 48,000/– రూపాయలు ఇప్పించడం జరిగింది. డ్రైవర్ లు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించాలి




**కౌతాళం మార్చి5(సూర్యఉదయం):–** కౌతాళం మండల కేంద్రంలో ఇంటి పన్ను వసూలుకు పంచాయతీ అభివృద్ధి అధికారులతో టీం లతో గ్రామములో పర్యటన చేస్తూ గృహపన్ను,నీటి పన్ను మరియు ఇతర పన్నులు ఆన్‌లైన్ ద్వారా స్వర్ణగ్రామ పంచాయతీ పోర్టల్‌లో చెల్లించే సౌకర్యం తెలియజేస్తూ పన్ను వసూలు ప్రతేక డ్రైవ్ డివిజనల్ అభివృద్ధి అధికారి,బాలకృష్ణ రెడ్డి పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఈ నెల25 లోగా పంచాయతీకి సంబంధించిన పన్నులు స్వర్ణగ్రామ పంచాయతీ పోర్టల్ ద్వారా తప్పనిసరిగా చెల్లించవలసిందిగా వారు సూచించారు.తాగునీరు సరఫరా,పారిశుద్ధ్య నిర్వహణ,వీధిదీపాల ఏర్పాటు మరియు మరమ్మతులు వంటి మౌలిక సదుపాయాల నిర్వహణకు అవసరమైన నిధులు పన్నుల ద్వారా సమకూరుతాయి.కాబట్టి గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పన్నులు చెల్లించి పంచాయతీకి సహకరించగలరని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యోగిస్వారెడ్డి,నవీన్,సర్పంచ్ పాల్ దినకర్,పాల్గొన్నారు.

